రుణ మాఫీతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్

■ రూ.31వేల కోట్లని చెప్పి రూ.6 వేల కోట్లు మాత్రమే చేశారు
■ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి కలెక్టరేట్/కంది, జూలై 19 : రుణ మాఫీ పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్య పెడుతున్నదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. రూ.31 వేల కోట్లు ఒకేసారి రైతు రుణ మాఫీ చేస్తామని ప్రకట నలు ఇచ్చి కేవలం రూ.6 వేల కోట్లు చేశార న్నారు. రైతులకు కాంగ్రెస్ చేసింది గోరంత, కొండంతలుగా గొప్పలు చెప్పుకోవడం వి డ్డూరంగా ఉన్నదన్నారు. కేసీఆర్ హయాంలో మొదటి విడుతలో రూ.35 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. రూ.లక్ష లోపు రుణాల మొత్తం కేసీఆర్ హయాంలో రూ.19 వేల కోట్లు ఉంటే ఇపుడు రూ.6 వేల కోట్లకు ఎలా తగ్గిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో రైతుల ఖాతాల్లో గత పదేం డ్లలో రూ.లక్ష కోట్లు చేరిందన్నారు. రూ.70 వేల కోట్లు రైతు బంధు కింద కేసీఆర్ రైతు లకు ఇచ్చారని వివరించారు. రూ.30 వేల కోట్లు రుణమాఫీ కింద ఇచ్చారన్నారు. రూ.7 వేల కోట్లను లక్షా 20 వేల మంది రైతుల కుటుంబాలకు బీమా కింద చెల్లించిన విష యాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మొత్తం మీద కాంగ్రెస్ నేతల మొహంలోనే ఆనందం కని పిస్తుంది తప్ప రైతుల మొహంలో కనిపిం చడం లేదని విమర్శించారు.

లక్ష రుణమాఫీ లెక్క తప్పిందా..?

■ బీఆర్‌ఎస్ హయాంలో రూ.678 కోట్లు మాఫీ
■ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.279 కోట్లు మాఫీ
■ రైతుల సంఖ్య, మాఫీ నిధుల తగ్గుదలపై అనుమానాలు
■ పంట రుణమాఫీపై స్పష్టతలేక రైతులు ఇబ్బందులు
■ రుణమాఫీ సమాచారం తెలియక రైతులు అసహనం

పంట రుణమాఫీ కోసం ఫోన్‌లో మెసేజ్ చూసుకుంటున్న రైతులు

సంగారెడ్డి, జూలై 19 (నమస్తే తెలంగాణ) : పంట రుణాల మాఫీపై గందరగోళం నెలకొన డంతో రైతులు అయోమయానికి గురవుతు న్నారు. సంగారెడ్డి జిల్లాలో 48,970 మంది రైతులకు లక్ష మేరకు పంట రుణాలు మాఫీ అ యినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు 51,167 రైతుల ఖాతాల్లో రూ.279.6 కోట్ల జమ చేసినట్లు తెలిపింది. ఈ మేరకు రైతు కు టుంబాల జాబితాలను విడుదల చేసింది. రుణమాఫీ వివరాలు రైతులకు చేరవేయడం లో వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు విఫలమయ్యారు. రైతులు తమకు పంట రు ణమాఫీ అయ్యింది లేనిది తెలియక ఇబ్బందు లకు గురవుతున్నారు. జిల్లాలోని చాలా ప్రాం తాల్లోని రైతులు తమకు పంట రుణమాఫీ వర్తించిందా లేదా అనేది తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదిస్తు న్నారు. పంట రుణమాఫీపై వ్యవసాయశాఖ, లీడ్‌బ్యాంక్ మేనేజరు వద్ద సైతం సరైన వివ రాలు లేవు. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో రూ.2 లక్షల వరకు ఎంత మంది రైతులు అర్హులు ఉన్నారనే సమాచారం సైతం జిల్లా అధికారుల వద్ద లేదు. రాష్ట్రస్థాయి అధి కారులు, బ్యాంకు కంట్రోలర్ల వద్ద మాత్రమే రుణమాఫీ లెక్కలు ఉన్నాయని, తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని అధికారులు చెప్పడం గమనార్హం.

నాడు అలా.. నేడు ఇలా..

బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2018లో లక్ష రూపా యల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంగారెడ్డి జి ల్లాలో 1.13 లక్షల మంది రైతులకు లక్ష రూ పాయల పంట రుణమాఫీ చేసింది. పంటరు ణమాఫీ మొత్తం రూ.678 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.2 లక్షల పంట రుణమాఫీ చేస్తామని ప్రకటించింది. గురు వారం లక్ష రూపాయలు పంట రుణమాఫీ చేసింది. జిల్లాలో 51,167 మంది రైతులకు రూ.279.6 కోట్ల రుణం మాఫీ చేసింది. బీఆ ర్‌ఎస్‌తో పోలిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వంలో రుణమాఫీ అయిన రైతుల సంఖ్య 50 శాతం మాత్రమే ఉన్నారు. రైతుల సంఖ్య, పంట రుణమాఫీ నిధుల మొత్తం సగానికి తగ్గుముఖం పట్టడంపై రైతులు, రైతు సంఘాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. 2023-24లో సంగారెడ్డి జిల్లాలో రైతులు 1,79,322 మంది రైతులు 15,948 కోట్ల పంట రుణాలు తీసుకున్నారు. 2022లోనే కాంగ్రెస్ పంట రుణాలు మాఫీ చేస్తామని చెప్పడంతో 2022-23, 2023-24లో పంట రుణాలు తీసుకున్న రైతులు తిరిగి చెల్లిం చలేదు. దీంతో పంటరుణం మాఫీకి అర్హులైన రైతుల సంఖ్య 2.50 లక్షల వరకు ఉంటుం దని రైతు సంఘాలు చెబుతున్నాయి. లక్ష రూపాయల వరకు రుణాలు తీసుకున్న రైతుల సంఖ్య 1.50 లక్షల వరకు ఉంటుందని అయితే ప్రభుత్వం మాత్రం 51,167 మంది రైతులకు రుణమాఫీ చేయడంపై అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయని రైతులు, రైతు సంఘాలు చెబుతున్నాయి. నిబంధనలు కఠి నతరం చేయడం, పీఎం కిసాన్ సమ్మాన్ జాబి తాను అమలు చేయడం తదితర కారణాలతో లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా తగ్గినట్లు తెలుస్తుంది.

అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి

రహదారితో పాటు పైపు లైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రోజ

బొల్లారం, జూలై 19: అభివృద్ధి పనుల్లో అవకతవకలు జరగకుండా నాణ్యతగా చేప ట్టాలని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజాబాల్ రెడ్డి అధికారులను ఆదే శించారు. శుక్రవారం మున్సిపాలిటీ పరి ధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆమె పర్యవేక్షించారు. స్థానిక మహాత్మా గాంధీ ప్రధాన రాస్తా నుంచి జ్యోతి థియే టర్ వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు, మిషన్ భగీరథ నీటి పైప్ లైన్ పనులను పరిశీలిం చారు. అనంతరం బీరప్ప బస్తీలో పర్య టించి, కాలనీ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఈ కిష్టయ్య, సిబ్బంది ప్రశాంత్, మాజీ వార్డు సభ్యురాలు శారద తదిత రులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి

■ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ■ రిక్షా కాలనీలో పరిశుభ్రతపై తనిఖీ

అవగాహన ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 19 : దోమల నివారణ కోసం ఇండ్లలో ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హితవు పలి కారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణపై అవగా హన కార్యక్రమాలు చేపట్టాల న్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు. శుక్ర వారం సంగారెడ్డి పట్టణంలోని రిక్షా కాలనీలో కలెక్టర్ పరిసరాలను తనిఖీ చేశారు. అక్కడ నివసిస్తున్న ప్రజల పరిశుభ్రతపై ఆరా తీశారు. ఎక్కువ రోజుల నుంచి నీరు నిల్వ ఉన్న పాత్రలు, కుండీలను శుభ్రం చేయాలని సూచించారు. ఇండ్లలోనూ నీరు నిల్వ ఉన్న కుండీలు, డ్రమ్ములను పరిశీలించారు. విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల నివారణ కోసం నిర్వహించిన అవగాహన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ..ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖా నలో సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య శిబిరాలను నిర్వహించా లని మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ అధికా రులు సమన్వయంతో పని చేయాలని ఆదే శించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

హైదరాబాద్ ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కోహీర్, జూలై 19 : తమ సమస్య లను పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు హైదరాబాద్ ఐసీడీఎస్ కార్యా లయం వద్ద ఆందోళన నిర్వహించా రు. శుక్రవారం జహీరాబాద్ పరిధిలో ని ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచ ర్లు తమకు మే నెల వేతనం అందించా లని కమిషనర్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నా రు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర అధ్య క్షురాలు సునీత, కోశాధికారి మంగ, జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్, శోభ, నాగ రాణి, విజయలక్ష్మి, గౌరమ్మ, జగదాంబ, తది తరులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తాం

రేజింతల్‌లో మాట్లాడుతున్న చైర్మన్ సచిన్ గోయల్

న్యాల్‌కల్, జూలై 19 : చెరుకు రైతు లకు అన్ని విధాలా లబ్ధి చేకూర్చి వారి జీవన ప్రమాణాలను మెరుగు పర్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నా మని రాయికోడ్ మండల పరిధిలోని మటూర్‌లోని గోదావరి ఆగ్రో ప్రొడ క్షన్ చక్కెర కర్మాగార చైర్మన్ సచిన్ గోయల్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మామిడ్గి, మెట ల్‌కుంట, రేజింతల్ గ్రామాల్లో చెరుకు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నవంబర్‌లో క్రషింగ్ సీజన్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలోగోదా వరి ఆగ్రో ప్రొడక్షన్ చక్కెర ఫ్యాక్టరీ కెన్ మేనే జర్ రవీందర్‌రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయా గ్రామ రైతులు తదిత రులు పాల్గొన్నారు.

బెస్ట్ బ్లడ్ డోనర్‌గా భిక్షపతిరెడ్డి

గుమ్మడిదల, జూలై 19 : మండల పరిధి లోని బొంతపల్లికి చెందిన భిక్షపతిరెడ్డి ఇంటర్నేషనల్ వైశ్యాస్ ఫెడరేషన్ బెస్ట్ డోన ర్, మోటీవేటర్‌గా ఎంపికయ్యారు. వివేకా నంద స్వచ్ఛంద సేవ యోగా సమితి అధ్య క్షుడు ప్రతి ఏడాది మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని వంద ల మంది యువతతో శిబిరం ఏర్పాటు చేసి రక్తదానాన్ని బ్లడ్ సెంటర్‌కు అందజేస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఐవీఎఫ్ సంస్థ బెస్ట్ బ్లడ్‌డోనర్‌గా ఎంపిక చేసినట్లు ఈ అవార్డును ఈ నెల 20న ముషీరాబాద్ లోని వైశ్రయ్ హోటల్ ప్రాంగణంలోఅవా ర్డును అందుకోనున్నట్లు తెలిపారు.

ఇంటింటా ఇన్నోవేటర్‌పై సమీక్ష

సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎంపీడీవో ఉమాదేవి

గుమ్మడిదల, జూలై 19 : స్థానిక మండల పరి షత్ కార్యాలయంలో శుక్రవారం ఇంటింటా ఇన్నోవేటర్‌పై సంస్థ ప్రతినిధి సాయిశ్రీజా, ఎంపీడీవో ఉమాదేవి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న సమ స్యలను పరిష్కరించే ఆలోచన ఉంటే 9177678543 నంబర్ ద్వారా తెలియజే యాలన్నారు. కార్యక్రమంలో మండలం లోని గ్రామాల జీపీ కార్యదర్శులు, ఆశ వ ర్కర్లు, ఐకేపీ ఏపీఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోర్గి చెక్‌పోస్ట్ తనిఖీ

మోర్గి చెక్‌పోస్ట్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రూపేశ్‌కుమార్

నాగల్‌గిద్ద, జూలై 19 : మండల పరిధిలోని మోర్గి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేయడంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవన స్థలాన్ని శుక్రవారం ఎస్పీ రూపేశ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయిలును అడిగి పోలీసుల పరితీరును తెలుసుకున్నారు. ఆయన వెంట అదనపు ఎస్పీ సంజయ్‌కుమార్, నారాయణఖేడ్ సీఐ వెంకట్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదిత రులు ఉన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

మర్షద్ దర్గాలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణాశివరాజ్‌పాటిల్

సదాశివపేట, జూలై 19 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావర ణాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ముర్షద్ దర్గాలో మొక్క లు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కమిషనర్ ఉమ, కౌన్సిలర్ విద్యాసాగర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

రాయికోడ్, జూలై 19 : మండల పరిధిలోని రాయికోడ్, పీపడ్‌పల్లి గ్రామాల్లో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి జగదీశ్ ఇంటింటికీ ఐదు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రతి ఒక్కరూ 5 మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎం షరీఫ్, మండల ఉపాధి హామీ అధి కారి రమేశ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కంది, జూలై 19 : ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కంది మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి పిలుపునిచ్చారు. వన మహో త్సవంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కలివేముల, చెర్ల గూడెం గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. వర్షాలు కురుస్తుండడంతోగ్రామాల్లో మొక్కలు నాటి సంరక్షిం చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్య దర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఆర్ ఏఈకి ప్రమోషన్

న్యాల్‌కల్, జూలై 19 : మండలంలో పీఆర్ ఏఈగా పని చేస్తున్న కృష్ణజ్యోషికి డీఈగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణజ్యో సిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీ డీవో సురేశ్, ఝరాసంగం పీఆర్ డీఈ మల్లేశం, మండల నాయకులు, కాంట్రా క్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

మాట్లాడుతున్న ఏపీఎం చంద్రశేఖర్

సిర్గాపూర్, జూలై 19 : మహిళల ద్వారా ఆర్థిక స్వావలంబన కోసం డ్వాక్రా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్ అన్నారు. శుక్ర వారం స్థానిక కార్యాలయంలో మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళాసంఘాల ఆర్థిక లావా దేవీలు, బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి తదితర వాటిపై చర్చించారు. కార్యక్రమంలో సీసీలు సంతోశ్, హన్మాండ్లు, సాయిలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కోహీర్, జూలై 19: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన కల్యాణలక్ష్మి, షా దీముబారక్ చెక్కులను పంపిణీ చేయడం లేదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఈ నెల 16న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో శుక్రవారం చెక్కులకు మోక్షం లభించింది. జహీరాబాద్ పట్టణం లోని ఓ ఫంక్షన్ హాలులో ఎంపీ సురేశ్‌కు మార్ షెట్కార్ 708 కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే మాణి క్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో ఆర్డీవో రాజు, తహసీల్దార్ బాలశం కర్, జైపాల్‌రెడ్డి, సత్యనారాయణ, నాగ రాణి, నాయకులు రామలింగారెడ్డి, ఎంజీ రాములు, కండెం నర్సింహులు, మాజీ ఎంపీపీ షౌకత్‌అలీ, షాకీర్ అలీ, లబ్ధిదా రులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి ఉత్సవాలు

పూజలు చేస్తున్న పూజారులు

హత్నూర, జూలై 19 : హత్నూర-మాధుర శివారులోని దత్తాచలక్షేత్రం వద్ద గురుపౌ ర్ణమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

చెరువు పరిసరాల్లో శుభ్రత చర్యలు



జేసీబీతో చెరువు పరిసరాలను శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, జూలై 19 : ఆర్సీపురం డివిజన్‌లోని రాయసముద్రం చెరువు వా కింగ్ ట్రాక్‌కు ఆనుకొని పిచ్చిమొక్కలు ఏ పుగా పెరిగాయి. చెరువు చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో మార్నింగ్ వాక ర్స్‌కి ఇబ్బందికరంగా ఉంది. ఈ సమస్యను వాకర్స్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆమె జేసీబీ సహాయంతో శుభ్రత చర్యలను చేపట్టారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, నాయకులు మల్లేశ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేడు ఎంపీ రాక

జిన్నారం, జూలై 19 : మండల పరిధిలోని ఖాజీపల్లికి ఎంపీ రఘునందన్‌రావు శనివా రం వస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు జగన్‌రెడ్డి, ఖాజీపల్లి గ్రామ జేపీసీ నాయ కులు తెలిపారు. పరిశ్రమలు వదిలే రసా యన వ్యర్థాలతో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం అయ్యాయని, దీంతో గ్రామం లో తాగు, సాగు నీటి కరువుపై ఎంపీని క లిసి వివరించామని తెలిపారు. ఈ నేపథ్యం లో ఎంపీ వస్తున్నారని చెప్పారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో మిషన్‌శక్తి అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

హత్నూర, జూలై 19 : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుం దని జిల్లా మహిళా సాధి కారత కేంద్రం సమన్వ యకర్త పల్లవి సూచిం చారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో మిషన్‌శక్తి 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. బాలికలు బాలురతో సమానంగా విద్యలో రాణించాలని సూచించారు. హెల్ప్ లైన్ నంబర్లు 181, 1098 ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సఖి సీఏ కల్పన, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ ప్రశాంతి, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

నీటిలోనే ట్రాక్టర్ డ్రైవర్ మృతదేహం

రాస్తారోకో నిర్వహిస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు

పటాన్‌చెరు, జూలై 19 : లక్డారం లో క్వారీలో ట్రాక్టర్‌తో పాటు నీటిలో పడిన ట్రాక్టర్ డ్రైవర్ పిచ్చ కుంట్ల నర్సింహులు మృతదేహం వెలికితీయడంలో అవాంతరాలు వస్తున్నాయి. పటాన్‌చెరు మండ లం లక్డారం గ్రామంలో గురు వారం క్రషర్ల వద్దకు వెళ్లిన ట్రాక్టర్ తీసుకుని డ్రైవర్ పిచ్చకుంట్ల నర్సింహులు (32) ప్రమాదవ శాత్తు క్వారీలో ట్రాక్టర్‌తో పాటు పడి గల్లంతైన సంగతి విదితమే. ఈ దుర్ఘట నలో నీటి లో మునిగి నర్సింహులు మృతి చెందాడు. శుక్రవారం పోలీసులు గజ ఈత గాళ్లను రంగంలోకి దించారు. లోతు ఎక్కువ ఉందని గజ ఈతగాళ్లు జంకుతున్నారు. ఇదే సందర్భంలో ప్రమాదం జరిగిన చోటకు చేరిన మృతుడి కుటుంబ సభ్యులు, బంధు వులు నష్టపరిహా రం డిమాండ్ చేస్తూ లక్డారం రహదారిపై రాస్తారోకో నిర్వహిం చారు. క్వారీని లీజుకు తీసుకున్న వారు దానిని మూసేసి ఏడాది అవుతున్నదని నష్ట పరిహారం ఇచ్చేందుకు నిరాకరించారు. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో స్పందించిన పటాన్‌చెరు సీఐ ప్రవీణ్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని వారిని పక్కకు జరిపేందుకు యత్నించారు. ఈ నేపథ్యంలో గ్రామ నాయకులు పలువురు క్వారీని తవ్విన యాజమాన్యంతో సంప్రదింపులు జరుపుతు న్నారు. పోలీసులు రాస్తారోకో చేస్తున్న కుటుంబ సభ్యులను నచ్చచెప్పి ముందుగా మృతదేహాన్ని బయటకు తీసే పనులకు సహ కరించాలని కోరారు. దీంతో ధర్నా విరమిం చారు. పటాన్‌చెరు డీఎస్పీ ర వీందర్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని రాత్రయినా తీయాలన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

బొల్లారం, జూలై 19: మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని బొల్లారం సీఐ గంగాధర్ హెచ్చరించారు. శుక్రవారం సా యంత్రం పారిశ్రామికవాడలో సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖ చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను పిలిచి కౌన్సె లింగ్ ఇచ్చారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలన్నారు.

ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మృతి

హత్నూర, జూలై 19 : ప్రమాదవశాత్తు మ త్స్యకారుడు మృతిచెందిన ఘటన హత్నూ ర మండలం చింతల్‌చెరులో శుక్రవారం జ రిగింది. హత్నూర పోలీసులు, బాధిత కు టుంబీకులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన అంబటిరమేశ్ (29) గ్రామ శివా రులోని అంబటివారికుంట వద్ద చేపల కాప రిగా ఉండడంతోపాటు చేపలు పట్టుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం చేపల కాపలా కో సం అంబటికుంటవద్దకు వెళ్తున్నట్లు కుటుం బీకులకు తెలిపి రాత్రయినా ఇంటికి రాలే దు. దీంతో శుక్రవారం తెల్లవారు జామున కుటుంబీకులు కుంట వద్దకు వెళ్లగా అంబ టిరమేశ్ మృతదేహం నీటిలో కనిపించిన ట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు నీటిలోపడి మృతి చెందినట్లు మృతుడి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సుభాశ్ తెలి పారు.

పదవి కోల్పోయిన కౌన్సిలర్

బొల్లారం, జూలై 19 : మున్సిపల్ 2020 ఎన్నికల్లో పదో వార్డ్ కౌన్సిలర్‌గా గెలిచిన బూరం శైలజను అనర్హురాలిగా ప్రకటిస్తూ జిల్లా కోర్టు శుక్రవారం తీర్పు వెలువరిం చింది. చౌదరి కులానికి చెందిన శైలజ, బీసీ జనరల్ స్థానంలో పోటీ చేసి గెలిచిందని రెండో స్థానంలో ఉన్న ఇండిపెండెంట్ అ భ్యర్థి నరసింహారాజు గతంలో న్యాయస్థా నాన్ని ఆశ్రయించాడు. ఈ మేరకు విచా రణ జరిపిన న్యాయాధికారి నాలుగున్న రేండ్ల తర్వాత కౌన్సిలర్ శైలజ ఎన్నిక అన ర్హతగా, రెండో స్థానంలో ఉన్న ఇండిపెం డెంట్ అభ్యర్థి నరసింహారాజును విజేతగా ప్రకటిస్తూ తీర్పునిచ్చారు. న్యాయాధికారి తీర్పు కాపీని బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ను కలిసి అందజేశారు. ఇండిపెండెంట్ అ భ్యర్థికి అండగా ఉంటామని అడిషనల్ కలె క్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సి లర్ గోపాలమ్మ, బొల్లారం మున్సిపల్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, ఇండిపెం డెంట్ అభ్యర్థి నరసింహారాజు, కార్మిక నాయకులు లక్ష్మిరెడ్డి, నాయకులు మహేం దర్ రెడ్డి, రాజ్ గోపాల్, వెంకటయ్య, యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి, అబ్దుల్ బషీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేత

విద్యార్థులతో ఆశ్రీ సొసైటీ సభ్యులు, ఉపాధ్యాయులు

కంది, జూలై 19 : మండల పరి ధిలోని ఎద్దుమైలారం జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులకు ఆశ్రీ సొసైటీ ఆధ్వర్యంలో విద్యాసామ గ్రిని అందజేశారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సొసైటీ ఫౌండర్ పూరకిశోర్‌రెడ్డి కుమార్తె పూర్విక్రారాంరెడ్డి బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు జోగప్ప, మాజీ ఎంపీటీపీ శ్రీని వాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీతాల కోసం కొనసాగుతున్న కార్మికుల నిరసన

వివిన్ డ్రగ్స్ పరిశ్రమలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

జిన్నారం, జూలై 19 : గడ్డపోతారం పారిశ్రా మికవాడలోని వివిన్ డ్రగ్స్ పరిశ్రమ కార్మి కులు ఎనిమిది నెలల జీతాల కోసం గురు వారం చేపట్టిన నిర సన, దీక్ష శుక్రవారం కొనసాగింది. పరిశ్రమ లోని ఎస్‌ఆర్‌పీ కాల మ్ ప్లాంట్ పైకి ఎక్కి చేపట్టిన దీక్ష అలాగే కొనసాగుతుండగా, మిగతా కార్మికులు పరి శ్రమ గేటు ఎదుట బైఠాయించారు. కార్మి కులు చేపట్టిన నిరసనకు బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్ మద్దతు తెలి పారు. పెండింగ్‌లో ఉన్న 8 నెలల జీతాలను వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. పరిశ్రమ యజమాన్యం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. జీతా లు ఇవ్వక పోతే ఆత్మహత్య చేసుకుంటామని కార్మికులు హెచ్చరించారు. కార్మికులు చేపట్టిన ఆందోళ నతో పరిశ్రమ ఎండీ శనివారం వస్తానని చెప్పారని, సమస్య పరిష్కారం అవుతుందని కార్మికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కేతకీలో ఎంపీ ప్రత్యేక పూజలు

ఎంపీ సాగర్ ఈశ్వర్ ఖండ్రేను సన్మానిస్తున్న ఆలయ అధికారులు

ఝరాసంగం, జూలై 19 : మండల కేంద్రం లో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ ఎంపీ సాగర్ ఈశ్వర్ ఖండ్రే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్ర వారం ఆలయ అర్చ కులు బీదర్ ఎంపీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలోని అమృత గుండంలో జలలింగాన్ని, గర్భగుడి లోని పార్వతి సమేత సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికా రులు, అర్చకులు బీదర్ ఎంపీకి పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చక బృందం తదిత రులు పాల్గొన్నారు.

భేషరతుగా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

కంది, జూలై 19 : ఎన్నికల ముందు ఇచ్చి న హామీ మేరకు రైతులందరికీ భేషరతుగా రూ.2లక్షల పంట రుణమాఫీ చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజీ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాం గ్రెస్ ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.34వేల కోట్ల మేర రుణమాఫీని ఒకే సారి భేషరతుగా అమలు చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు నిబంధనలతో రైతు లకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డా రు. లక్ష లోపు పంట రుణాలను కేవలం రూ.7వేల కోట్లకు పరిమితం చేశారని, ని బంధనల పేరుతో రైతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయడం తగదన్నారు. రైతు భరోసా నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రామచంద్రాపురం, జూలై 19 : ఆర్సీపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలిగింపులో భాగంగా శనివారం మధ్యా హ్నం 12 నుంచి 1.30గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ సంజీవ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఆర్సీపురం పరిధిలోని 11కేవీ ఫీడర్‌లో అన్ని కాలనీలకు వర్తిస్తుం దన్నారు.

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో..

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంఐ జీ, ఉస్మాన్‌నగర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో చెట్ల కొమ్మల తొలిగింపులో భాగంగా తెల్లాపూ ర్‌తో పాటు కాలనీల్లో మధ్యాహ్నం 1.30 నుంచి 3గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ బాలకృష్ణ తెలిపారు. కొల్లూర్ 2బీహెచ్‌కే ఫీడర్‌లో 12.30గం టల నుంచి 1.30గంటల వరకు విద్యుత్ ఉండదని ఆయన తెలిపారు.